

అంబానీ ఇంట పెండ్లి సందడి ముగిసింది. ఆ వివాహ మహోత్సవంలో ప్రతి వస్తువూ అపురూపమే! వాటన్నిటిలో ప్రత్యేక ఆకర్షణగా అతిథులను అలరించిన వెండి కళాకృతులు కొన్ని! అవన్నీ మన తెలంగాణ గడ్డ మీద రూపుదిద్దుకున్నవే. కరీంనగర్ నుంచి తరలి వెళ్లినవే. తరాల కిందట తళుకులీనిన కరీంనగర్ ఫిలిగ్రీ కళ .. ఇటీవలి కాలంలో పూర్వ వైభవం సంతరించుకుంది. అంతర్జాతీయ వేడుకల్లో వెలుగులు పంచుతున్న కళాకృతుల తయారీకి చిరునామా సిల్వర్ ఫిలిగ్రీ ఆఫ్ కరీంనగర్ (సిఫ్కా). అంతరించిపోతున్న కళ ను అందలం ఎక్కిస్తున్న సిఫ్కా కథ ఇది..





# అంబానీ ఇంట పెండ్లికి..
# సబ్బినాడు జ్ఞాపిక



గద్దె అశోక్ కుమార్

కరీంనగర్ ఫిలిగ్రీ అంటే తెలియని వారు ఉండరు. 400 ఏండ్ల కిందనే ఖ్యాతి గడించిన ఈ హస్తకళ రెండు దశాబ్దాల క్రితం అంతరించే స్థితికి చేరుకున్నది. అప్పుడు కళను బతికించాలని ముగ్గురు యువకులు సబ్బినాడుకు సొంతమైన ఫిలిగ్రీ గ్రాఫ్ పెంచాలని కంకణం కట్టుకున్నారు. కేవలం ఒక్కరిద్దరు కళాకారులకు మాత్రమే సొంతమైన ఈ కళను ఇప్పుడు ఉన్నతస్థాయికి తీసుకెళ్లారు. సుమారు రెండువందల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వీరు ఉమ్మడిగా తీర్చిదిద్దుతున్న చంద్రలోహ జ్ఞాపికలు జీ-20 శిఖరాగ్ర సమావేశాల్లో అదనపు వెలుగులు పంచాయి. తాజాగా అంబానీ వారింటి పెండ్లికి అంబారీపై ఊరేగుతూ వెళ్లాయి. ఆ వివాహోత్సవంలో తెలంగాణ ప్రత్యేకతను చాటాయి. ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

ఒకప్పుడు గోల్కొండ కేంద్రంగా పాలించిన కుతుబ్ షాహీలు, ఆ తర్వాత వచ్చిన ఆసఫ్‌జాహీలు ఈ కళను ఎంతగానో ఆదరించారు. కాలక్రమంలో పోషణ



కోల్పోయి కనుమరుగయ్యే దశకు చేరిన ఈ హస్తకళ కరీంనగర్ జిల్లా ఎలగందులలో పునరుజ్జీవం పోసుకుంది. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన కరీంనగర్‌లో స్థిరపడింది. అరుదైన ఈ హస్తకళను ప్రోత్సహించేందుకు సిల్వర్ ఫిలిగ్రీ ఆఫ్ కరీంనగర్ (సిఫ్కా) పేరిట ఒక సొసైటీ ఏర్పాటైంది. ఔత్సాహిక యువతీ, యువకులకు శిక్షణ